CC-O. In Public Domain. Digitized by eGangotri





Sri Vidyabharathi Book Centre, Sringeri
శృంగేరి శ్రీ శారదాపీఠము

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



శ్రీ విద్యా శంకరాలయము : శృంగేరి

శృంగేరి

ఋష్యాశ్రమములు పరిపూర్ణ పవిత్రతకు నిలయములు.
భారత దేశపు పశ్చిమకనుమలలో నిత్యశ్యామల

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కోమలమైన అరణ్యముల నడుమ - పీఠభూమిపైన - తుంగానదీ తటమున అతిపూర్వకాలమున విభాండక మహర్షి ఆశ్రమ ముండెడిది. ఆయన కుమారుడు ఋష్యశృంగుడు. ఆయన అమాయికతను వాల్మీకి రామాయణమున రమణీయముగా వర్ణించెను. దశరథుని పుత్రకామేష్టియాగమును చేయించిన దాయనే. ఆయనకు సంబంధించిన ఆశ్రమ ప్రదేశము ఋష్యశృంగపురమై-నేటికి 'శృంగేరి' అన్న పేరుతో - ప్రకృతి రామణీయకతకు నిలయమై అలరారుచున్నది. విభాండక మహర్షి ఆశ్రమ స్థలమున నేటికిని లింగమొకటి కలదు. ఋష్యశృంగుని సమాధిస్థానము సమీపములో 'కిగ్గ' యను చోటునం దున్నది.

హైందవ సంస్కృతి సమూలముగా నిర్మూలింప బడెడు కాల మొకప్పుడు నీచమైన బౌద్ధజైన శాక్త మత శాఖల నవలంబించు వారివలనరాగా శ్రీ శంకర

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భగవత్పాదులు అవతరించి భారతీయ చైతన్యమును పునర్వ్యవస్థీకరించి పునరుజ్జీవనము చేసి పునఃప్రతిష్ఠ చేసిరి. సనాతన హైందవ సంస్కృతిని రక్షించుటకు ఆయన భారతదేశమున నాలుగు మూలలందు నాలుగు వేదములకు చిహ్నములుగా నాలుగు మఠములను నిర్మించిరి. శృంగేరి శాంతిస్వర్గమని - ప్రకృతి సౌందర్య విలసితమైనదని - శ్రీ శంకర భగవత్పాదులు యజుర్వేద పీఠమైన శ్రీ శారదా పీఠము నిచట నిర్మించిరి. మిగిలిన మూడును బదరీ, పూరీ, ద్వారకలందు.

ఆనాటినుండి నేటివరకు శృంగేరిలోని శ్రీ శారదా పీఠము అవిచ్ఛిన్న గురుపరంపరా సంప్రదాయ విద్యమానమై ప్రకాశించుచు, శృంగేరిని హైందవ సంస్కృతికి నిలయముగా, శంకరానంతర తాత్త్విక దార్శనిక భావనలకు ప్రభవస్థానముగా-తపశ్చక్రవర్తుల ఆశ్రమస్థానముగా జ్యోత్స్నవిలసితము చేసినది.

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శంకర భగవత్పాదాచార్యులవారు

ఉత్తర తిరువాన్కూరులో కాలడి గ్రామమున శివగురు ఆర్యాంబ దంపతులకు శ్రీ శంకరులు జన్మించి, మూడవ సంవత్సరమున తండ్రిని గోల్పోయి, అయిదవ సంవత్సరమున ఉపవీతులై, కొలది కాలమున సకలవేద శాస్త్రాధ్యయనమును ముగించి, తల్లి అనుమతితో సన్న్యసించి, శ్రీ గోవింద భగవత్పాదుల శిష్యులై వేదాంత రహస్య మవగాహన చేసికొని, గురాజ్ఞతో కాశీకి వెళ్ళి బ్రహ్మసూత్రములకు ముఖ్యోపనిషత్తులకు భగవద్గీతకు భాష్యములు రచించిరి. భాష్యములలో విపులముగా చర్చించి తేల్చిన సందేశమును - నూరు శ్లోకములలో - పది శ్లోకములలో - ఒక శ్లోకములో - శ్లోకార్ధములో చక్కగా పొదిగించి చెప్పిరి.

నిర్గుణమైన పరతత్త్వమును, సామాన్యులు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తెలిసికొనుటకు వీలు లేదని వారి కది సగుణమని చెప్పిరి. నిర్వ్యాపంచికముగా చూచినప్పుడది నిర్గుణము. వ్యాపంచిక దృష్టితో చూచినప్పుడది సగుణమే. మాయావచ్ఛిన్నమగు ఈశ్వరుడై భక్తానుగ్రహమునకై తత్తదిష్ట దేవతా స్వరూపములు ధరించును. శ్రీశంకరులు శివ విష్ణు దేవి సూర్య గణపతి కుమారస్వామి పూజావిధానములను సంస్కరించి - ఆయా దేవతా ప్రార్థనా శ్లోకములను అనేకములుగా రచించి భక్తులకు మేలు చేసిరి. ఈ దేవతా రూపములు భిన్నములు కావు. పరతత్వరూపములే. గాఢమైన భక్తితో స్వార్థత్యాగము చేసినప్పుడు ఈశ్వరానుగ్రహము లభించి దానివలన అద్వైత జ్ఞానము కలిగి - ముక్తి యగును. ఆనాడు జనాదరణమందున్న ఈరు దేవతామూర్తుల పూజావిధానములను సంస్కరించి వ్యవస్థీకరించుటవలన ఆయన షణ్మతస్థాపకు డయ్యెను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

(శ్రీవిద్య - జ్ఞాన భక్తి కర్మ యోగ సంపుటీకరణ మని, క్రియాత్మకమైన అద్వైత సాధనమని శ్రీ చక్రా ర్చనమును మహాచారముగాచేసి దాని ఆంతర సాంకే తిక సత్యమును గ్రహించుటకై అంతర్యాగమును నిర్ణ యించిరి.

క్రియావాదిగా - భక్తుడుగా - ఆంతరద్రష్టగా - మహాకవిగా - మహాత్ముడుగా - కార్యశూరుడుగా - శంక రుల వ్యక్తిత్వము అద్భుతమైనది. అన్ని చింతనా మార్గములను వాటి వాటి స్థానములందుంచి - యావ త్ప్రపంచ భావనా సర్వ దిగ్దర్శక చిత్రమును - ఆయన సిద్ధాంత మొక్కటే సమష్టి రూపముగా ప్రదర్శించు చున్నది. సమైక్యత చేయుచున్నది. సర్వచింతనామార్గ స్థానీయముగా, సర్వసమైక్య రూపముగా నుండుట వలననే ఆయన సిద్ధాంతము సర్వోత్కృష్టమై - యావ త్ప్రపంచ అవలంబిత సిద్ధాంతము కాబోవుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శంకరులు శృంగగిరిలో తుంగానదీ వామ తటమున తాతిపై శ్రీ చక్రమును నిర్మించి - బ్రహ్మ విద్యారూపమైన శారదా ప్రతిష్ఠ చేసిరి. అచట పీఠా చార్యునిగా శ్రీ సురేశ్వరాచార్యులనుచేసి వారికి చంద్రమౌళీశ్వర స్ఫటిక లింగమును, రత్నగర్భ గణపతి మూర్తిని నిచ్చిరి. అవి నేటికి నిత్యపూజార్చనలతో ప్రకాశించుచున్నవి.

శ్రీ సురేశ్వరాచార్యులవారు

శ్రీ సురేశ్వరాచార్యులవారికి విశ్వరూపాచార్యులని నామాంతరము. ఆయన పూర్వాశ్రమమున వేద పారంగతుడు. పూర్వమీమాంసా నిధి. శంకరుల శిష్యుడై శంకర భాష్య పారంగతుడైనాడు. ఆయన శృంగేరీ శారదా పీఠాధిపతియై న్యాయ పూర్వ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మీమాంసా శాస్త్రాధారముగా బ్రహ్మమీమాంసా భవనము కట్టినవాడు.

(శ్రీ) శంకరుల బోధలకు సంక్షేపరూపమైన సమర్పణగా (శ్రీ) సురేశ్వరాచార్యులవారు నైష్కర్మ్యసిద్ధి రచించిరి. (శ్రీ) శంకరుల బృహదారణ్యక తైత్తిరీయ ఉపనిషద్భాష్యముల కాయన వార్తికములను వ్రాసి వార్తికకారుడని కీర్తింపబడెను. (శ్రీ) శంకరుల దక్షిణామూర్తి స్తోత్రమునకు మానసోల్లాసమను వ్యాఖ్యాన మును-పంచీకరణ వ్యాఖ్యానమును రచించిరి.

(శ్రీ) శంకరానంతరకాలమున ఆధ్యాత్మిక చింతనకు, వైదిక సంస్కృతికి నిలయముగా (శ్రీ) శృంగేరి శారదా పీఠమును తీర్చిదిద్దినవారు (శ్రీ) సురేశ్వరాచార్యులవారు. ఈనాటికి వీరి సమాధి అధిష్ఠానము శృంగేరిలో (శ్రీ) శారదాదేవి ఆలయమునకు ఆగ్నేయ దిగ్భాగమున నిత్యపూజా గౌరవము లందుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శారదా పీఠము

శ్రీ శంకరులు, శ్రీ సురేశ్వరులు - మొదలు నేటివరకు శారదాపీఠాధిపతులైన ఆచార్య పురుషులు మహాతపస్వులగుటయే గాక సమకాలిక మత సిద్ధాంతములను సంపూర్ణముగా అవగాహన చేసికొన్న విద్వాంసులయి - మహాతార్కికులయి - మహాభక్తులై - అద్వైత సిద్ధాంతమును పదిలముగా నిలబెట్టుచు వచ్చిరి. శ్రీ శృంగేరి శారదాపీఠ దివ్యత్వ మెట్టిదనగా ఆది శంకరుల కాలమునుండి ధారావాహికమై అవిచ్ఛిన్నమైన పరంపరా నిత్యత్వమును కలిగియుండుట మాత్రమే గాక - పరంపరలో వచ్చిన జగద్గురువులవంశ వైయక్తిక చరిత్రలలోను వారి వారి మేధాసంపత్తిలోను విభిన్నత్వ మున్నప్పటికి - వారందరు ఆధ్యాత్మిక పారిశుద్ధ్యమును సమున్నత స్థితియందుంచి రక్షించి -

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యీనాటివరకు భక్తిశ్రద్ధలకు ఆత్మత్యాగమునకు లోకోత్తరమైన ఆదర్శముగా శృంగేరీ ప్రకాశించుటకు తోడ్పడిరి.

క్రీ. శ. 14-వ శతాబ్దమున శ్రీ విద్యారణ్యులు ఆయన సోదరుడు శ్రీభారతీకృష్ణతీర్థులు పీఠాధిపతులై-ఆనాటి సామ్రాజ్యపాలకుల భక్తిశ్రద్ధలకు లక్ష్యములైరి. అప్పటినుండి నేటివరకు ప్రవర్తిల్లిన అన్ని భారత రాజ వంశములు రాజ్యములు (నేపాలు సహా) శృంగేరీ శారదా పీఠమును సేవించినవి. శృంగేరీ సంస్థానము ఏర్పడి వృద్ధిపొందినది. మైసూరు రాజవంశము మాత్రమేగాక పీష్వాలు, హైదరు, టిప్పు, తిరువాన్కూర్, కొచ్చిన్, బరోడా, గ్వాలియర్, ఇందోర్ ప్రభువులు నైజాము మొదలగువారు శృంగేరి జగద్గురువులను సేవించి ఆచార్య పురుషుల ఆశీస్సులను అర్థించిరి.

Sri Vidyabharati Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామివారు

ప్రస్తుతము పీఠాధిపతిగానున్న (36-వ వారు) శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామివారు పూర్వ పీఠాధిపతుల తేజశ్శక్తులను సంగ్రహించి - సంప్రదాయ సిద్ధముగా మత వ్యాఖ్యానము చేయుచు అన్ని తరగతుల జనముతో అన్నిరకములవారగు శిష్యులతో బహుమార్గ విస్తారులై సత్యసాధకులతో సన్నిహితులుగా మెలగుచున్నారు.

శ్రీ ఆదిశంకరుల భారత యాత్రవలె-యీ జగద్గురువులు ముమ్మారు చేసిన భారతయాత్ర భగ్నోజ్జీవన కరమై సాంస్కృతిక సమైక్యత కల్గించినది. శ్రీ జగద్గురువులు పాదములు పెట్టిన చోట్లెల్ల - వారి అనుగ్రహముతో ఆశీర్బలముతో సర్వజన శాంతి సౌఖ్యదాయిగా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మారుచున్నవి. అయిన ప్రోత్సాహముతో, అనుగ్ర
హముతో అనేక దేవాలయములు, విద్యాలయములు
వెలసినవి. ఛిన్నాభిన్నములైన జాతీయ సాంస్కృతిక
ఆధ్యాత్మిక శక్తులను ప్రోగుచేసి శ్రీ జగద్గురువులు
పదింతలుగా ఉద్ధృతము చేయుచున్నారు.

మన మాయనను సమీపించినప్పుడు మన
మనస్సులలోని బూజు దులిపివేయబడినవని, మానసిక
మాలిన్యము తుడిచివేయబడినదని-అయన ఉప దేశముల
వలన కేవలము కటాక్ష వీక్షణమువలన - మనలను
ఉద్ధరించుచున్నారని మనకు తోచును.

శ్రీ భారతీతీర్థ స్వామివారు

శ్రీ శంకరుల కాలమునాటినుండి పరంపరలోని
గురువులు అతిజాగ్రత్తగా శిష్యసంవరణము చేసిరి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వారి యెన్నిక ఉత్తమమైనదని కాలమే సాక్షీభూత ముగా నున్నది.

శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామివారు శ్రీ శారదాంబా ప్రేరితులై 1974 సం॥ రము నవం బరు 11 వ తేదీన శిష్యసంపరణముచేసి తమ ఉత్తరాధి కారిని నియమించి ఆ శిష్యునికి 'శ్రీ భారతీతీర్థ' అను యోగపట్టానామ మనుగ్రహించిరి.

ఈ శిష్యస్వాములు అతి చిన్న వయసులో సంస్కృతమున కావ్యనాటకాలంకారాదులను పూర్తి చేసి సంస్కృతభాషా పారావార పారీణులైరి. వీరు 14 సం॥ముల వయసులో విరక్తిభావముతో గృహ మును వదలి గురువులను అన్వేషించుచు ఉజ్జయినిచేరి అచ్చట విజయము చేసియున్న శ్రీ శృంగేరి జగద్గురు చరణములను ఆశ్రయించిరి. నాటినుండి శుశ్రూషాపర ములై శ్రీ జగద్గురువులను సేవించుచు, న్యాయ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మీమాంస వేదాంత శాస్త్రముల నధ్యయనముచేసి పండిత ప్రకాండులైరి. 'ఏకసంత' వలననే కృష్ణ యజుర్వేదమును పూర్తిచేసిరి. స్వయంకృషివలననే తమిళ, కన్నడ, హిందీ, మళయాళ భాషలను అవలీలగా మాతృభాషా తుల్యములుగా నేర్చిరి. వీరి మాతృభాష తెలుగు. ఆంగ్లమున సమీచీనమైన పరిచయము. సంస్కృత భాషా సాహిత్య పారమును చూచినవారు. వీరు విద్యామూర్తులు. నిత్యమందస్మితులు. మధుర భాషణులు. దర్శింపవచ్చిన వారెల్లరు ఆకర్షింపబడి వీరియొద్ద కాలమును విస్మరించి యుందురు.

హైందవ పవిత్రస్థలములం దభిమానముగల వారు, ఆస్తికులు — యీ పవిత్ర మఠమునకు జన్మము వలననే శిష్యులైన ఆంధ్ర ద్రవిడ కర్ణాటక కేరళ దేశీయులు — ఈ పీఠాధిపతులను దర్శించి పీఠదేవతల — శ్రీ జగద్గురువుల అనుగ్రహమునకు పాత్రులు కాగలరని విశ్వసించుచున్నాము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మీరు తేలికగా శృంగేరి చేరవచ్చు!

శృంగేరి ప్రయాణము సుకరమైనది. సులభమైనది, కష్టమైనది కాదు.

(1) బెంగుళూరు చేరి అక్కడనుండి సరాసరి బస్సుమీద (210 మై) శృంగేరి చేరవచ్చును. ఉదయమొక బస్సు రాత్రియొక బస్సు కలవు. రైల్వేస్టేషను కెదురుగా గవర్నమెంటు బస్సు డిపోనుండి బయలు దేరును.

(2) బెంగుళూరుచేరి అక్కడనుండి పూనారైలు మార్గమున కడూరు (రైలు లేక రోడ్డు)నకు చేరి కడూరునుండి బస్సులో చిక్కమగళూరుచేరి, అటనుండి బస్సులో శృంగేరి చేరవచ్చును.

(3) బెంగళూరునుండి రైలుమీదగాని రోడ్డుపై గాని షిమోగా (శివమొగ్గ) చేరి అక్కడనుండి బస్సుపై శృంగేరి చేరవచ్చును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

(4) గుంతకల్లునుంచి హోస్పేటచేరి అక్కడ నుండి బస్సుపై షిమోగాచేరి, అక్కడ మరియొక బస్సుపై శృంగేరి చేరవచ్చును.

(5) అనంతపురం జిల్లా పెనుగొండనుండి బస్సు మార్గ చిత్రదుర్గ వెళ్ళి అక్కడనుండి బస్సుమార్గ షిమోగాచేరి, అక్కడనుండి మరియొక బస్సుపై శృంగేరి చేరవచ్చును.

(6) హైదరాబాదునుండి నేరుగా శృంగేరికి బస్సు కలదు.

శృంగేరిలో భక్తులకు చక్కని వసతి సౌకర్యము లున్నవి. అతిథి గృహము లున్నవి. మఠమువారు వచ్చిన వారికి భోజనము ఉచితముగా పెట్టుదురు.

మూల్యము

Sri Vidyabharathi Book Centre, Sringeri

ముద్రణ: క్రాంతి ప్రెస్, మద్రాసు - 600 001

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శృంగేరి శారదాపీఠము వారి ప్రచురణలు

శ్రీ శంకరాచార్య విజయము

శ్రీ లలితా సహస్రనామము

విష్ణు సహస్రనామము

దక్షిణామూర్తి స్తోత్రము

శివానందలహరి

మోహముద్గరము

మంత్రపుష్పము

కనకధారా స్తోత్రము

ఆదిత్యహృదయము

సౌందర్యలహరి

స్తోత్రకదంబము (శంకర విరచిత స్తోత్రములు)

శంకర విజయగాథ (చిత్రములలో)

శ్రీ మఠమువారి ఆమోదము పొందిన ప్రకటనలు

శ్రీ చక్ర విలసనము

శ్రీ చక్ర పూజావిధానము

Sri Vidyabharathi Book Centre, Sringeri